17వ సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,26 జూన్ 2024


## మార్కెట్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్** :మార్కెట్ యార్డ్ ఆఫీస్,ధాన్యం కొనుగోలు గోడౌన్ లను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మంగళవారం తెల్లవారు జామున పరిశీలించారు. పాలకొల్లు నర్సాపురం రోడ్లో గల మార్కెట్ యార్డ్ ప్రాంతానికి పలువురు జనసేన ప్రజా ప్రతినిధులతో ఆయన విచ్చేశారు. సంబంధిత అధికారులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు,కౌన్సిలర్లు తోటఅరుణ, కొప్పాడికృష్ణవేణి, బొమ్మిడి సూర్యకుమారి, నియోజకవర్గ జనసేన,టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చెం నాయుడును సత్కరించిన టిడిపి నేత శ్రీధర్



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సమాచార, పశుసంర్ధక,మార్కెటింగ్,డెయిరీ డెవలప్మెంట్, మత్సకార శాఖ మంత్రి కింజరపు అచ్చెంనాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజషన్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్. వీరితో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి, దాసరి అప్పన్న, గంధం సతీష్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరానికి నీరందాలి

### జలవనరుల శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో మంత్రి రామానాయుడు సమీక్ష



**అమరావతి/పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంట కాలువల శివారు ప్రతి ఎకరానికి నీరు అందేలా అధికారులంతా క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో ముంపు సమస్యఎదురు కాకూడదన్నారు. అన్నదాతకు మేలు జరిగేలా కాలువలు, డ్రైన్లలో అవసరమైనప్రక్షాళనపనులనుయుద్ధప్రాతిపదికనపది రోజుల్లోమొదలు పెట్టేలా సమయత్తం కావాలన్నారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం ఆయన చాంబర్‌లోజలవనరులశాఖ ప్రత్యేకప్రధానకార్యదర్శి జిసాయిప్రసాద్, సలహాదారులు ఎం.వెంకటేశ్వర రావులతో కలిసి శాఖకు సంబంధించిన ఉన్నత ఇంజనీరింగ్ అధికారులు, అన్ని జిల్లాల ఎస్ఇ.లతో మంత్రి రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిసమీక్షచేశారు.

ఈసందర్భంగామంత్రి రామా నాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ప్రాజెక్టులు, కాలువలు, డ్రైన్లు, ఏటిగట్లు వంటి పనులపై నిర్లక్ష్యం వల్లనే అస్తవ్యస్తంగా తయారయ్యాయి అన్నారు. ఆనాడు ఎన్టీ రామారావు, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యంతనిస్తూ పరిపాలన సాగించారన్నారు. ఆ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబురైతాంగానికిమేలు జరగాలని ఉద్దేశంతోనే బడ్జెట్ ఇబ్బందులు ఉన్న ప్రత్యేక నిధులు ఇచ్చేందుకు సుముఖత తెలిపారన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎటువంటి కష్టనష్టాలు ఎదురుకాకుండాపంట కాలువలు, మురుగు డ్రైన్లలో ప్రక్షాళన పనులు పదిరోజుల్లోగాచేపట్టేలా ప్రతి పాదనలు సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా తూడు,గుర్రపు డెక్క, మట్టి తొలగింపు పనులు చేపట్టాలన్నారు.కాలువలు, డ్రైన్లలో లాకులు, అవుట్ స్లూయిస్, షట్టర్ తలుపుల మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు.

## నేడే జిల్లాకు కొత్త కలెక్టర్ రాక



**ఏలూరు,మేజర్‌న్యూస్**:ఏలూరుజిల్లా కలెక్టర్‌గా నియమితులైన కె.వెట్రి సెల్వి బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మొదట ప్రకాశం జిల్లాలో శిక్షణా కలెక్టర్‌గా పనిచేశారు. 2016 నుంచి ఏడాదిన్నరపాటు మదనపల్లి సబ్ కలెక్టర్‌గా పనిచేస్తునే కుప్పం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిణిగా అదనపు బాధ్యతలు నిర్వహించారు.
నెల్లూరు జాయింట్ కలెక్టర్‌గా,సమగ్ర శిక్షాఎస్పిడిగా పని చేశారు. 2024 ఫిబ్రవరి నుంచి స్త్రీ శిశు సంక్షేమ శాఖలో డైరెక్టర్‌గా ఉన్నారు.తాజా బదిలీల్లో ఏలూరు జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. కలెక్టర్ వెట్రిసెల్వి బుధవారం ఉదయం జిల్లాకు చేరుకుంటారు కలెక్టరేట్‌లో ఉదయం9.30 గంటలకు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దేశంలోని అతిపెద్ద రెవిన్యూ డివిజన్‌గా గుర్తింపు పొందిన మదనపల్లి సబ్ కలెక్టర్ గా తనదైన శైలిలో రాణించారు.చిన్నవయస్సులోనే 2014లో ఐఏఎస్‌లో 143వ ర్యాంకును సాధించిన వెట్రిసెల్వి కుప్పం స్పెషల్ ఆఫీసర్‌గా ప్రతిభ చూపారు.నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గాపదోన్నతిపొందారు.భూసమస్యలన్నింటిని పరిష్కరించి తనదైన శైలి చూపించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ఐదు హామీలపై క్యాబినెట్లో సంతకం చేసిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చిత్రపటానికి ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 16347 పోస్టులు భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛను 3వేల నుంచి 4వేలు పెంపు, అన్నా క్యాంటీన్ పునర్ధారణ అంశాలపై క్యాబినెట్లో ఆమోదం తెలపడంపై వారు అర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కూరాకుల బుజ్జి, వాణిజ్య సెల్ విభాగ అధ్యక్షులు ఇమ్మటి రత్నాజీ, టిడిపి నాయకులు గువ్వల మావుళ్ళ రావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు రేవూరివెంకటేశ్వరరావు,రామారావు,పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పితానిని కలిసిన గురుకుల సిబ్బంది



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**పెనుగొండడాక్టర్‌బి.ఆర్అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్తేరు రాణి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని,ఉపాధ్యాయులు పిల్లలకు మంచి విద్యను అందించాలని ప్రభుత్వం తరఫునుంచి రావలసిన నిధులను మంజూరు చేస్తానని తెలిపారు.

త్వరలోనే తాను గురుకుల పాఠశాల సందర్శిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు .

## నిత్యావసర సరుకులు అందించిన కొవ్వలి ఫౌండేషన్



**నరసాపురం, మేజర్‌న్యూస్:** వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వ్యక్తులకు కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ప్రతినెల ఉచితంగా నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు ఆయన నివాసంలో నిత్యావసర సరుకులను రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శిసంకు భాస్కర్ నాయుడుఅందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండేళ్ల క్రితం కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. విద్య వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి ప్రతి నెల వ్యాధుల బారి నుండి కోలు కునేందుకు మందులు అందిస్తున్నామన్నారు. పేదరికం వళ్ల చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో అందరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి అవుతుందనేనమ్మకంతోఅనేకమంది విద్యార్థులకు సహకారం అందిస్తున్నామ న్నారు. పెన్షన్ కూడా రాకుండాఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ప్రతినెలఅవసరమైన నిత్యవసర సరుకులు ఇస్తున్నామన్నారు. నియోజకవర్గంలో కనీస అవసరాలకు కూడా ఇబ్బందులు పడే ఎంతో మందిని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశంపార్టీరాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడురాజకీయాలక తీతంగా, కులమతాలకు అతీతంగాచేస్తున్నసేవాకార్యక్రమాలను చేపడుతున్నారు అన్నారు .ఈ కార్యక్రమంలోపలువురు ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# కలెక్టర్ బాధ్యతల నుండి రిలీవ్

### అందరికి ధన్యవాదాలు తెలిపిన ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:**ఏలూరుజిల్లాకలెక్టర్‌బాధ్యతలనుంచి మంగళవారం వె.ప్రసన్న వెంకటేష్ రిలీవ్ అయ్యారు. జిల్లాలో విధులు నిర్వహణ పరంగా ఈ రెండున్నర ఏళ్లకాలం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు.తాను జిల్లా కలెక్టర్‌గా విధులను సమర్ధవంతంగా రెండున్నర ఏళ్లకుపైగాజిల్లాకు సేవలు అందించడంలో సహకరించిన జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లాఎస్పీ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర అధికారులు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రసన్న వెంకటేష్ తెలిపారు. అదే విధంగా ప్రజలు, మీడియా, స్వచ్ఛంధ సంస్థలు ఇచ్చిన సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కాగా కలెక్టర్‌గా అందరి మన్ననలు పొందిన కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ 2022 జనవరి, 26వ తేదీన జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. అందరిని కలుపుకొని ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.తమదైన శైలిలో పనిచేస్తూ మంచి మనస్సున్న, సమర్ధుడైన కలెక్టర్‌గా గుర్తింపు సాధించారు.ప్రజా సమస్య పరిష్కారంగా ముందుండి, తమ సమస్యలను చెప్పుకొనేందుకు ఎవరు వచ్చినా జిల్లా కలెక్టర్ వారిని పలకరించి సావధానంగా సమస్యను విని పరిష్కారానికి సంబంధిత మార్గ నిర్ధేశాలను చేసేవారు.ప్రతి విషయంలో సూక్ష్మ ప్రణాళికతో పనిచేసి ఆయా కార్యక్రమాలను విజయవంతంచేసి అందరి మన్ననలుపొందారు.అకాలవర్షాలు,గోదావరివరదల సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారాఆస్థి, ప్రాణనష్టం లేకుండా అందరు సమన్వయంతో పనిచేశారు. మహిళలు, పిల్లల ఆరోగ్య పోషణపై దృష్టి సారించి 'ప్రాజెక్ట్ అక్షజ' సెయింట్ థెరిస్సా కళాశాల సహకారంతో ఐటిడిఎ మండలాల్లో పోషకాహారలోపం ఉన్న పిల్లలు, రక్తహీనత ఉన్న మహిళలకు సియస్ఆర్ చొరవ ద్వారా అనుబంధంగా పోషకాహారం అందించడంలో విశేష కృషిచేశారు.హింసాత్మక ఘటనలకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు.

## పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం

### ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**పెదవేగి,మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో పార్టీలను చూడమని, సమస్యల పరిష్కారమే అజెండాగా పనిచేస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలపాటి నరసింహామూర్తి పెదవేగిమండలం దుగ్గిరాల కార్యాలయంలో మంగళవారం ఉదయం చింతమనేని ప్రభాకర్ను కలిసి, పుష్పగుచ్చం అందించి, అభినందించారు. నియోజకవర్గం అభివృద్ధి. ప్రజాసమస్యల పరిష్కారం విషయంలో పక్షపాతం లేకుండా పనిచేయాలని ఆలపాటి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన చింతమనేని మాట్లాడుతూ ఇప్పుడు నేను నియోజకవర్గానికి ఎమ్మెల్యేను తప్ప ఒక వర్గానికో, పార్టీకో కాదన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి సంక్షేమం తన బాధ్యత అన్నారు. ఎవ్వరు ఏ పనిమీద వచ్చినా పరిష్కరించడానికి తనవంతు కృషిని అందిస్తాననిఆయనచెప్పారు.పార్టీలుఅనేవి ఎన్నికలవరికేనని, ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేగా తాను పార్టీలకు అతీతంగా పనిచేయాల్సి ఉంటుందని ఆ దిశగా తనవంతు బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టంచేశారు. హుందాతనంతో పనిచేసినప్పుడే ప్రజలు మనల్ని గుర్తుంచుకుంటారని, అప్పుడే మనం మన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినట్లని ఆయన తెలిపారు. టీడీపీ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పదకాల అమలులోనూ అర్హులను చూస్తామే తప్ప పార్టీల పేరుతో అనర్హులను అందలమెక్కించమని ప్రబాకర్ పేర్కొన్నారు. టీడీపీ నాయకులు బొప్పనసుధాకర్. తాతా సత్యనారాయణ, బలుసు లోకేశ్వర శ్రీనివాస్,ముసునూరి ప్రసాద్,రత్తయ్య,కొప్పాకగ్రామసర్పంచ్ పరాశరం, భాస్కర దీక్షితులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విదేశీ విద్య పేరు పునరుద్ధరణపై హర్షం

### వ్యక్తం చేసిన దళిత నేతలు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగాపేద విద్యార్థులు విదేశాలలో చదువుకునేందుకు ఉపయోగపడే అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి అదే పేరు పునరుద్ధరణపై దళిత నేతలు హర్షం వ్యక్తంచేశారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఈపేరును తొలగించి జగనన్న విదేశీ విద్యగా మార్పు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు యధావిధిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యగా పేరు పునరుద్ధరించడం సంతోషించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన నాయకులు తెన్నేటి సురేష్ మాదిగ మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులకు తెలిపారు. దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పెద్ద చదువులు చదవాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకం పెట్టి కోట్ల రూపాయలు వెచ్చించి పథకం ద్వారా లబ్ది చేకూర్చుతూ ఎంతో కాలంగా కొనసాగుతున్న పేరును మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న విదేశీ విద్యగా పేరు మార్చి, నిధులు దారి మళ్లించి యావత్తు దళిత జాతి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని ధ్వజమెత్తారు. పేరు మార్పు తగదని మా గొంతు వినిపించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జగనన్న విదేశీ విద్యగా పేరు మార్చుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగించిన జగన్మోహన్ రెడ్డిచరిత్రహీనుడిగా నిలిచారని విమర్శించారు. విదేశీ విద్యపేరు పునరుద్ధరించడంతో రాష్ట్ర వ్యాప్తంగా దళితులంత సంతోషం వ్యక్తం చేస్తున్నారని మాఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన సీఎం చంద్రబాబుకు రాష్ట్ర దళిత ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ఎస్ నాయకులు తెన్నేటి ఏసుబాబు మాదిగ, మెట్టపల్లి సుందర్ సింగ్ మాదిగ, మెరిపే మోజెష్ మాదిగ, లక్కవరపు బుజ్జి బాబు మాదిగ, తెన్నేటి శేఖర్ బాబు మాదిగ, మూటూరి లావణ్య కుమార్ మాదిగ తదితరులు ఉన్నారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** తొలిసారిగా శాసనసభ్యునిగా ఎన్నికైన మద్దిపాటి వెంకటరాజు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని ముగిసిన అనంతరం ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం మంగళవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు శ్రీవారి జ్ఞాపికను అందించారు. అనంతరం మండల ప్రజాపరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొని మండల అన్ని విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు.ఆశా వర్కర్లు వారి సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు.ఈక్రమంలోప్రజాప్రతినిధులు, మండల అధికారులు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చంటి,అప్పలనాయుడు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక తొమ్మిదవ డివిజన్లోని విఠలేశ్వర ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు శాసనసభ్యులు బడేటి చంటి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జిరెడ్డి అప్పల నాయుడు పుస్తకాలు పంపిణీ చేశారు.విరామమెరుగక, విశ్రమించక, నిరంతరం శ్రమిస్తూప్రజాశ్రేయస్సుతోపాటునియోజకవర్గాభివృద్ధికి కృషిచేసానని ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. తనను కలిసేందుకు వచ్చేవారంతా తనకోసం బొకేలు, శాలువాలు వంటివి కాకుండా విద్యార్థులకు ఉపయుక్తమయ్యేలా నోటు పుస్తకాలను తీసుకురావాలని బడేటిచంటిపిలుపునిచ్చారు.ఆ నినాదాన్నందుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు నోటు పుస్తకాలను తీసుకువచ్చి ఆయనకు అందిస్తూ ఉన్నారు.అలా వచ్చిన పుస్తకాలను ఎక్కడికక్కడ విద్యార్థులకు పంపిణీ చేస్తూ వస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. మంగళవారం ఏలూరులోని 9వ డివిజన్ పరిధిలోఉన్న తూర్పు వీధిలోని పిచ్చుకగుంట ఏరియాలో విఠలేశ్వర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు తలపెట్టడం శుభపరిణామం అని, దీనికి నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే చంటి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.చాలా సంతోషంగానూ ఉందని, ఎమ్మెల్యే ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వివధ హెూదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులతో పాటు 9 వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జీ ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, డివిజన్ ఇంచార్జీ కీర్తి కృష్ణ నాయుడు, జనసేన నాయకులు బుద్ధా నాగేశ్వరరావు, కంభంపాటి రామ్మోహన్ రావు,నందివాడ వెంకట రమణ,షేక్‌కరీమ్, రాము, బొందిలి ప్రీతమ్,లోవరాజు,పెమ్మిశెట్టి నాని, భాను,చిత్తరి శివ తదితరులు పాల్గొన్నారు.

# కాలవలో జారిపడిన విద్యార్థి మృతదేహం లభ్యం



తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెంలో రెండు రోజుల క్రితం ఆదివారం ఏలూరు కాల్వలో యాగర్లపల్లి కొత్త వంతెన వద్ద గల్లంతైన వానపల్లి మణికంఠ మృతదేహం లభ్యం అయ్యింది. సెలూన్ షాపునకు వెళ్లి యాగర్లపల్లి ఏలూరు కాలువలో దిగిన మణికంఠ(14) తొమ్మిదవ తరగతి విద్యార్థి గల్లంతైనాడు. గల్లంతైన వ్యక్తి కోసం మూడు రోజులుగా పోలీసు, ఫైర్ సిబ్బంది గాలించారు. మంగళవారం ఎండీఆర్ ఎఫ్ బృందాలు రంగంలోకి దిగడంతో కాలువ సమీపంలోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో మృతదేహం లభ్యం అయ్యింది. గల్లంతైన తమ కుమారుడు ఆచూకీ కోసం కన్నీరు మున్నీరుగా మణికంఠ తల్లిదండ్రులు విలపించారు. తరచూ మృత్యువాత పడుతున్న ప్రజలు - ఏలూరు కెనాల్ గట్లకు సరైన రక్షణ వలయం లేకపోవడం కారణంగా పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్నారు. తరచూ ఎటువంటి ప్రమాదాలు జరగడం పోలీసులు అగ్నిమాపక సిబ్బంది కనీసం రెండు మూడు రోజులు పాటు శ్రమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సరైన రక్షణ వలయాలు లేక కాలువ గట్లు దెబ్బతిని మూత్ర విసర్జన మలవిసర్జనలకు వెళ్లి పశువుల బాసిన వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఇకనైనా ప్రభుత్వం తగులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్య ద్వారానే అభివృద్ధి - సర్పంచ్ అంజిబాబు



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** చదువుకోవటం ద్వారానే గ్రామం, దేశంఅభివృద్ధి అవుతుందనిగొంది సర్పంచ్ మద్దాల అంజి బాబు అన్నారు. మంగళవారం ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలోఆయన మాట్లాడుతూప్రాథమిక దశ నుండిఅవసరమైన సామాగ్రి విద్యార్థులకు అందజేస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని గ్రహించిన ప్రభుత్వంఅన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో య ర్రంశెట్టి నాగేశ్వరరావు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వెంపను మరో కారంచేడు, చుండూరు ఘటనలులా చేయొద్దు

**- కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసిన బాధితులు**



**భీమవరం, మేజర్‌న్యూస్ :** అర్ధరాత్రి సమయంలో వెంప దళిత పేటలపై కత్తులు, కర్రలతో సామూహిక దాడి చేసి, దళిత యువతిపై సామూహిక అత్యాచార యత్నం చేసిన వారిని తక్షణం అరెస్టు చేసి, దళితులకు రక్షణ కల్పించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు కోరారు. మంగళవారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వెజెండ్లకి కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాధితులు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత దళితులు మాట్లాడుతూ అర్ధరాత్రి సుమారు 70మంది పైనే ఆధిపత్య కులాలు వారు మాపై దాడి చేశారని, మహిళలు అని కూడా చూడకుండా బట్టలు కూడా చింపేసారని వాపోయారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు, జై భీమ్ సైనిక దళ్ అధ్యక్షులు మీసాల జయరాజు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం రూరల్ మండలం వెంప పెద్ద పేటపైఈ నెల 23వ తేదీన బీసీ కులానికి చెందిన కొంతమంది యువకులు ఉద్దేశ్య పూర్వకంగా దళిత యువకులతో వాగ్వివాదానికి దిగి దాడి చేసారన్నారు. మరలా అదే రోజు సాయంత్రం దళిత యువకుడు సెంటర్లో ఉన్న షాప్ కి వెళ్ళగా అక్కడే కాపుకాసిన బీసీ యువకులు అతనిపై తీవ్రమైన దాడికి దిగడంతో కొద్దిపాటి ప్రతిఘటనతో బయటపడ్డాడని చెప్పారు. అదే రోజు మూడవ సారి అర్ధరాత్రి సుమారు 11-12 గం.ల మధ్య బీసీ కులస్తులైన శెట్టిబలిజ, యాదవులు కలిపి సుమారు 70 మంది పైనే దళిత పెద్దపేటకు వచ్చి కర్రలతో,కత్తులతో గేటులను, గోడలను గట్టిగా కొడుతూ, రోడ్డుపై పార్క్ చేసి ఉన్న బైక్ లను ధ్వంసం చేస్తూ మాలనా కొడకల్లారా ఎక్కడ దాక్కున్నార్రా అంటూ పరుష పదజాలంతో కులాన్ని దూషిస్తూ గట్టిగా అరుస్తూ నిద్రిస్తున్న దళిత కుటుంబంపై దాడి చేసి ఇంటి నుంచి బయటకు రాకపోతే మీ ఇల్లు తగలబెట్టేస్తామని భయభ్రాంతులకు గురిచేశారన్నారు. మహిళ , చిన్న పిల్లాడిని సైతం వదల్లేదని అవేదన వ్యక్తం చేశారు. సామూహికంగాఆ ఇంట్లోనే ఉన్న దళిత మహిళ చెస్ట్ మీద చేతులు వేసి బయటకు లాగి అత్యాచార యత్నం చేశారని తెలిపారు. ఆ సమయంలో పోలీసులు రాకపోయుంటే ఒక్క ఇంటిపైనే కాకుండా నిద్రలో ఉన్న దళితుల అన్ని ఇళ్ళపై కూడా తీవ్రమైన రక్తపాతాన్ని సృష్టించేవారన్నారు. మరో కారంచేడు, చుండూరు ఘటనల సరసన వెంప ఘటన చేరేదని విచారం వ్యక్తం చేశారు. దళితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టం ఎస్సీ అట్రాసిటీ చట్టం ప్రకారంగా కేసు నమోదు చేసి, వారిని వెంటనే అరెస్టు చేయాలని ,అత్యాచార యత్నం చేసిన వారిపై నిర్భయ, దిశ చట్టాల ప్రకారం బాధిత మహిళకు న్యాయం చెయ్యాలని వారు కోరారు. ఇంత పెద్ద ఘటన జరిగితే నరసాపురం డిఎస్పీ ఈ ఘటనపై బాధితులు కలవడానికి వెళ్లినా కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ కేసును సాక్ష్యాత్తు ఎస్పీ పర్యవేక్షించాలని కోరారు.వెంప అన్ని దళిత పేటలకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిటీ వేసి, దర్యాప్తు చేసి,బాధితులకు అండగా ఉంటాం: జిల్లా ఎస్పీ డా.అజిత వేజేండ్లు అనంతరం జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల మాట్లాడుతూ జిల్లా అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో నరసాపురం, భీమవరం డిఎస్పీ లతో కలిపి ఒక కమిటీ వేస్తామని,తక్షణం ఘటన దర్యాప్తు చేసి ఎవరైతే దోషులు ఉన్నారో వారందరిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బాధితులకు అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్, సీఐటీయూ మండల నాయకులు పెద్దపాటి శ్యామల,ఇంజేటి శ్రీనివాస్, బాధిత గ్రామస్తులు ఇంజేటి శ్రీమూర్తులు,బండిరాజు,ప్రభాకరరావు,చిరంజీవి ,జి.అశోక్,పండు, చిలకపాటి ఆదాము, బి.సుబ్బారావు, ఎన్.సత్యా నందం, బాబీ, ఎం.మర్తమ్మ, ఐ.మరియమ్మ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం బకాయిలు తక్షణమే చెల్లించాలి



పెంటపాడు, మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు అన్నారు. పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైతులు, కౌలు రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆకుతీగపాడు రైతు భరోసా కేంద్రం పరిధిలో 210 మంది రైతుల వద్ద నుండి గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయగా, అప్పటి ప్రభుత్వం లో కొంతమంది కి నామమాత్రంగానే డబ్బులు జమ చేశారని, ధాన్యం తోలి రెండు నెలలు గడచినప్పటికి 210 మంది రైతులకు కోటి యాభై రూపాయల నుండి 3 కోట్ల రూపాయలు వరకు జమ చేయాల్సి ఉందని, తక్షణమే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని కోరారు. రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ దాల్వా ధాన్యం బకాయిలు తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, సత్వరమే కౌలు రైతులకు కౌలు రైతు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు తెలుగు రైతు మండల అధ్యక్షులు బుద్ధన ధనరాజు, రైతులు వంకా అప్పారావు, వంక రామకృష్ణ, కొణతాల నాగరాజు, జాలపర్తి నాగేశ్వరరావు, మొఖమాట్ల వీరన్న, మొఖమాట్ల రాంబాబు, పడాల రామారావు, జమ్మిశెట్టి శ్రీనివాస్, సోమిశెట్టి సత్యనారాయణ, జమ్మిశెట్టి అంకారావు, అలమండ అజయ్, దేపల్లి సుబ్బారావు, గెడ్డం రమేష్, అంబటి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలలతో భిక్షాటన చేయిస్తే చర్యలు

**- డా.సిహెచ్ సూర్య చక్రవేణి, బాలల సంరక్షణ అధికారి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో స్థానిక ఆర్ఆర్ పేట, పత్తేబాద్ నందు నెలల వయస్సు కలిగిన బాలునితో భిక్షాటన చేస్తున్న తల్లిని చైల్డ్ హెల్ప్ లైన్-1098 సిబ్బంది ద్వారా గుర్తించి డిసిపియూ కార్యాలయానికి తీసుకుని వచ్చికౌన్సెల్లింగ్ మంగళవారం నిర్వహించడం జరిగింది..వీరు పెదవేగి మండలం సూర్యపేట గ్రామానికి చెందిన వారని, భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తునారు అని,ఇది వారి కుల వృత్తిగా భావిస్తున్నారు.ఇది చట్ట వ్యతిరేకమైన పని అని ఇలాగే కొనసాగితే చట్టపరంగా చర్యలు చేపతామని,అలాగే ఎవరైనా చిన్నారులతో భిక్షాటన చేయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా బాలలు భిక్షాటన చేస్తే వారికి నగదు బదులు, వారికి కావల్సిన ఆహారం, వస్తువులు లేదా వసతి కల్పించడానికి ప్రయత్నించాలని, భిక్షాటనలేని జిల్లాగా తీర్చిదిద టానికి ప్రతి ఒక్కరూ సహకరించాలిల,పిల్లలందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇకనుండి ఎవరైనా రోడ్ల మీదకు అడుక్కోవటానికి వస్తే కేసులు బుక్ చేసి ఎఫ్ఐఆర్ చేయించి రిమాండుకు పంపిస్తామని హెచ్చరించారు.

## రహదారి మరమత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం,తణుకు ప్రధాన రహదారిపై మున్సిపల్ అధికారులతో రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తుండగా అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. తాడేపల్లిగూడెం పట్టణం పోలీస్ ఐలాండ్ సెంటర్, తణుకు రోడ్డులో ఏర్పడిన గోతులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సుమారు రూ.10 లక్షల వ్యయంతో పూడ్చే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ జయలక్ష్మి థియేటర్, బస్టాండ్ సెంటర్, ముత్యాలమ్మ గుడి నుంచి వచ్చే రహదారుల్లో కొన్ని ప్రాణాలు పోయాయన్నారు. బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లను చేపట్టాలని కమిషనర్ ను ఆదేశించారన్నారు. అవసరమైతే తన సొంత నిధులు వెచ్చిస్తానని తెలిపారన్నారు. 2014 నుంచి 2019 వరకు నియోజకవర్గంలో 280 రోడ్లు వేయడం జరిగిందన్నారు. అదే 2019 నుంచి 2024 వరకు 32 రోడ్లు వేయడం దుర్మార్గమన్నారు. జగనన్న కాలనీలో పూడిక పనులకు ఏడు కోట్లు ఖర్చు చేశారని, దానికి సంబంధించి ఎవరికి బిల్లులు చేశారో చెప్పలేని పరిస్థితిలో సిబ్బంది ఉన్నారన్నారు. దీనిపై విచారణకు ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆదేశించారన్నారు. పాలూరి వెంకటేశ్వరరావు, గుండుబోగుల సురేష్ పలువురు నాయకులు మాట్లాడారు. రహదారి మరమ్మతు పనులను మున్సిపల్ ఇన్చార్జ్ కమిషనర్ మురళీకృష్ణ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాళ్ళ గోపి, పైబోయిన చిన్న వెంకటరామయ్య, గురుజు సూరిబాబు, పాలూరి బురయ్య, బయనపాలెపు ముఖేష్, చాపల రమేష్, అడబాలమురళి,గుండు మొగుల అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# భీమడోలులో ప్రారంభమైన ప్రత్యేక పారిశుధ్య పరిరక్షణ పనులు



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య పరిరక్షణ కార్యక్రమాలను చేపట్టనున్నట్టు పంచాయతీ విస్తరణాధికారి సుందరి తెలిపారు. సన్నాహక చర్యలో భాగంగా పంచాయతీ విస్తరణ అధికారి మంగళవారం కొన్ని గ్రామపంచాయతీలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ విస్తరణాధికారి మాట్లాడుతూ, ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుధ్య పరిరక్షణ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను శుభ్రం చేయాలని, క్లోరినేషన్, ఇతర కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తాగునీటి పైపుల లీ కేజీలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయతీ సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యలను అమలు చేయాలని కోరారు. ఈ మేరకు వైద్య ,ఆరోగ్యశాఖ సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. ఇదే క్రమంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, ఈ మేరకు ప్రజల అవగాహన కల్పించాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అంగన్ వాడి కేంద్రాల పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వసతి గృహాలు ,తినుబండారాల షాపులలో గల పదార్థాలపై ఈగలు ,దోమలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతుల పరిశుభ్రత, దాన్ని అమలు చేయడం విషయమై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నీటి నిల్వలులేకుండా చూడడంతో పాటు ,మురుగు కాలువల ద్వారా పారే నీటి ప్రవాహాలను క్రమబద్ధీకరించాలన్నారు.

## కేసుల రాజీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-న్యాయమూర్తి విజయదుర్గ**



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 29వ తేదీన నర్సాపురంలో అన్ని కోర్టుల సముదాయాలలో జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు మరింత సమ న్యాయ అందించడానికి న్యాయవాదులు తమ వంతు కృషి చేయాలని 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి.విజయ దుర్గ అన్నారు. మంగళవారంబార్ అసోసియేషన్ హాల్ నందు న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కొన్ని అపరిష్కృతంగా ఉన్న సివిల్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపార్టీల వారికి సమ న్యాయం అందించడానికి ఇరు పార్టీల న్యాయవాదులు సహకరించాలని, రాజీ పడతగిన క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులలో కూడా కక్షిదారులకు లోక్ అదాలత్ యొక్క ఉపయోగాన్ని తెలియజేయాలని కోరారు.గతంలో కంటే ఎక్కువ కేసులు రాజీ అయ్యేటట్లు న్యాయవాదులు అందరూతమ వంతు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు జి.గంగ రాజు, కె. శ్రీనివాస్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, జనరల్ సెక్రెటరీ ఆర్.జి కుమార్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హమీద్ ప్యానల్ లాయర్ లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం





**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అమలు చేసిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య చరిత్రలో ఓ చీకటి అధ్యాయం అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఏలూరు సత్రంపాడు లోని ఆదిత్య డిగ్రీ కాలేజీలో మంగళవారం సాయంత్రం ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గారపాటి చౌదరి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ చీకటి అధ్యాయమని, ప్రజాస్వామ్యం రాజకీయ చరిత్రలో అత్యంత ఘోరమైన అత్యవసర పరిస్థితి అన్నారు. రాజ్యాంగ హక్కులను హరించి తద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా నాడు నియంతృత్వ పాలన కొనసాగిందన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న అర్జుల మురళి మాట్లాడుతూ ఎమర్జెన్సీ విధించిన కాలంలో దేశంలో ఎదురైన ఇబ్బందులను, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ఏలూరుకు చెందిన ముద్దాని దుర్గారావును గారపాటి చౌదరి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్నేని కృష్ణ ప్రసాద్, ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కీర్తి రాంప్రసాద్, బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఉండవల్లి వెంకట్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన దానభాస్కర్, ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాది రాంబాబు, దెందులూరు అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి చైతన్య, కైకలూరు అసెంబ్లీ కన్వీనర్ వి, విష్ణు, చింతలపూడి అసెంబ్లీ కన్వీనర్ ఏసుబాబు పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అతిసార, సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు



**భీమవరం,మేజర్‌న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో అతిసారం, సీజనల్ వ్యాధుల అరికట్టెందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలపై పురపాలక సంఘ కమీషనర్ ఎమ్.శ్యామల పురపాలక సంఘ కార్యాలయ కౌన్సిల్ హాల్ నందు అసిస్టెంట్ కమీషనర్, మున్సిపల్ ప్రజరోగ్య, ఇంజనీరింగ్ సిబ్బంది సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్యామల వారు మాట్లా డుతూ ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి ఏమినిటీస్ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని ఏఇ కి అందజేయాలి అని చెప్పారు. అలాగే త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్ నందు టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలి అన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్ ట్యాంక్ స్టెయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలన్నారు. వార్డు సచివాలయ సిబ్బంది సదరు విషయాలను మానిటర్ చేయాలని ఆదేశించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళు రోడ్లు వెంబడి చెత్త పోగులు లేకుండా వాటిని ఎప్పటికికప్పుడు తరలింపుకు శానిటేషన్ సెక్రటరీలు శానిటరీ ఇన్స్పెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన లీకేజీలు అరికట్టకపోతే త్రాగునీరు కలుషితమయ్యి డయేరియా ప్రబలుతుందనిపేర్కొన్నారు. వెంటనే లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్, ఎస్.ఎస్, పిడబ్ల్యుడి ట్యాంకుల నీటి నిల్వలను తరచు టెస్టింగ్ చేయించాలని, అలాగే గృహాల్లో వినియోగించే ట్యాంకులను కూడా టెస్టింగ్ చేయడంతో పాటు శుభ్రంగా ఉంచుకునేటట్టు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు "స్టాప్ డయేరియా కాంపెయిన్" నినాదంతో ప్రతీ వార్డులో డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించావల్సినదిగా వార్డు సచివాలయ ఏఎన్ఎంలు, వార్డు శానిటేషన్ సెక్రటరీలు ఏమినిటీస్ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.సీజన్ మారినందున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రాజెక్టు కన్నా ముందే పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందే నిర్వాసితులకు సంబంధించి అన్ని సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.
సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఏలూరు స్ఫూర్తి భవనంలో బత్తుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును అమరావతి నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నందుకు అభినందనలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా యధాతథంగా నిర్మాణం చేయాలని ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎన్నో త్యాగాలు చేసిన నిర్వాసితులకు సంబంధించిన అన్ని సమస్యలను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని తక్షణమే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలో పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులు గిరిజనే తురులకు పోడు భూములకు పట్టాలవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన కారణంగా రైతాంగానికి అవసరమగు విత్తనాలు ఎరువులు ప్రభుత్వం సబ్సిడీ ధరలకు అందించాలని రైతులకు పంట రుణాలు ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల పై సమీక్ష చేశారు. ఈ కొత్త ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయుటకు కృషి చేయాలని ఆయన కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో ఏలూరు, జంగారెడ్డిగూడెం,నూజివీడు పట్టణాలలో నిర్మించిన టిడ్కో గృహాలను డీడీలు కట్టిన లబ్ధిదారులకు ప్రభుత్వం తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించి అందజేయాలని కృష్ణ చైతన్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఏలూరు జిల్లాలో సిపిఐ పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేయుటకు పార్టీ కార్యకర్తలు ఒక కార్యాచరణని రూపొందించుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి వెంకటేశ్వరరావు ఎండి మున్నీరు సన్నేపల్లి సాయిబాబు ఎం వెంకటాచారి ఉప్పులూరి హేమ శంకర్ పుప్పాల కన్నబాబు బాడిస రాము కారంధారయ్య జమ్మి శ్రీనివాస్ కంచర్ల గురవయ్య జెవి రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా రాత పుస్తకాలు పంపిణీ



**పెదవేగి, మేజర్‌న్యూస్:** ఆర్థిక పరిస్థితి బాగాలేక చిన్నారులు విద్యకు దూరం కాకూడదనే ఆలోచనే రాత పుస్తకాల పంపిణీ అని బాపిరాజుగూడెం గ్రామ సర్పంచ్ జోగి పెదపెంటయ్య అన్నారు. పుస్తకాలు కొనుగోలు చేయలేని దుస్తితిలో కొంతమంది పేద తల్లిదండ్రులు తమ చిన్నారులను బడికి పంపించడంలేదని, అలాంటివారిని దృష్టిలో పెట్టుకుని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు అవసరమైన రాతపుస్తకాలను సొంతనిధులతో సమకూర్చారని ఆయన చెప్పారు. పెదవేగి మండలం బావి రాజుగూడెంలో పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలతోపాటు చింతమనేని ప్రభాకర్ సమకూర్చిన రాతపుస్తకాలను ఎంఈవో 2 అరుణ్కుమార్తో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెదపెంటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని భవిష్యత్ను ఉన్నతంగా మార్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మద్దాలసహదేవుడు,తలకొండ జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్‌లో గుర్తుతెలియని శవం



**లక్ష్మణేశ్వరం :** మండలంలోని లక్ష్మణేశ్వరం పంచాయతీ పరిధిలో చెత్త శుద్ధి కేంద్రంలో రేకుల షెడ్డు పైపుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సోమవారం రాత్రి ఈఘటన జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మరణించిన వ్యక్తికి సుమారు 45 సంవత్సరాలు ఉండవచ్చని స్థానిక వీఆర్వో చిరంజీవి తెలిపారు. ఘటన స్థలానికి రూరల్ ఎస్సై గురవయ్య,వీఆర్వో చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి వైవి సత్యనారాయణ తదితరులు చేరుకుని పరిశీలించారు.అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మృతుని వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై గురవయ్య తెలిపారు.